# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



గురువారం 16 జనవరి 2025


## బండలాగుడు పోటీలను ప్రారంభించిన మంత్రి

**రాయచోటి, జనవరి 15ప్రభాత వార్త**



సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం రాయచోటి మండలం, మాసాపేట, పాత రాయచోటి నందు పదిలం శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎడ్లబండలాగుడు పోటీలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాత రాయచోటికి చెందిన పదిలం శివ సాంప్రదాయ బద్ధంగా నిర్వహించే బండలాగుడు పోటీలను ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామన్నారు. బండలాగుడు పోటీలను తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు హాజరయ్యారు. ఈ పోటీలలో గెలుపొందిన ఎడ్లకు మంత్రి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

## సిద్దవటం కోటను సందర్శించిన కడప జిల్లా కలెక్టర్

**సిద్దవటం, జనవరి 15, ప్రభాతవార్త:**

మండలంలోని సిద్దవటం పురావస్తు శాఖ పరిధిలో ఉన్న కోటను మంగళవారం సంక్రాంతి పర్వదినాన జిల్లా కలెక్టర్ శ్రీధర్ కుటుంబ సభ్యులు సందర్శించారు. కోటలోని , 2 మండపాలు, కోట ముఖ ద్వారం, పార్కు, కామాక్షి ఆలయం, రాణి స్థానపువాటిక, రాజ మహల్, రాణి మహల్, బిస్మిల్లా షావలీ దర్గా, శివలింగం పలు పురాతనమైన శిల్పాలను తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కోట అపురూప శిల్పాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం

- ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించాలి - క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి - రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి





**గాలివీడు, జనవరి 15(ప్రభాతవార్త):**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నదని ప్రతి ఒకర్రు ఏదో ఒక క్రీడలో రాణించాలని రాష్ట్ర రవాణా, క్రీడ, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం ఆయన అరవీడు పంచాయతీలో ఎల్లంపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పట్టణాల నుంచి యువత గ్రామాలకు చేరుకుని కుటుంబసభ్యులతో ఆహ్లాదకరంగా పండుగను జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. గ్రామాలకు చేరుకున్న యువత గత మూడు రోజులుగా వివిధ రకాల ఆటలను ఆడుతూ సంతోసంగా గడుపుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలో రాణించి గ్రామంతో పాటు రాష్ట్రానికి కూడా మంచిపేరు తీసుకురావాలని కొనియాడారు. యువత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ సమిష్టిగా గెలుపోటములపై సానుకూలమైన వాతావరణాన్ని తలపించేలా ఆటలు ఆడుతూ ఉండాలని పిలుపునిచ్చారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షులు మందపాటి రవీంద్రబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో సిరులు నిండాలి..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, జనవరి 15, ప్రభాతవార్త :**

ప్రతి గుమ్మంలో సంక్రాంతి లక్ష్మీ కొలువై.. ప్రతి కుటుంబంలో సంతోషాల సిరులను నింపి భోగభాగ్యాలను ప్రసాదించాలని జిల్లా కలెక్టర్ డి శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. మూడు రోజుల సంక్రాంతి వేడుకల్లో భాగంగా మంగళవారం మకర సంక్రాంతి సందర్భంగా స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి కుటుంబ సభ్యులతో కలిసి మకర సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. హరిదాసుల సందళ్ళతో బంగ్లాలోకి వచ్చిన గంగిరెద్దుకు జిల్లా కలెక్టర్ దంపతులు పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలు సమర్పించి సంప్రదాయబద్ధంగా పూజలు చేసి.. గంగిరెద్దుల యజమానికి సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సంక్రాంతి పండుగ మన సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. వ్యవసాయానికి ప్రాధాన్యతనిచ్చే ఈ పండుగలో గంగిరెద్దులు, వాటి యజమానులు కూడ కీలక పాత్ర పోషిస్తున్నారు. వారిని గౌరవించడం మనందరి బాధ్యత." అని అన్నారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి, అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు. ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి సిరుల పంటలు పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# అలీపల్లెలో పరువు పోతోందని ... కన్న కొడుకునే కడతేర్చారు ...!

**హత్య కేసు తారుమారు చేసేందుకు ప్రయత్నం...!!**

**రాజంపేట అర్బన్ జనవరి 15 ప్రభాతవార్త**

ఊర్లో పరువు పోతుందని కన్న కొడుకునే కడ చేర్చిన కసాయి తల్లి దండ్రుల ఉదంతమిది. పేగు బంధాన్ని కూడా మరిచి పరువు కోసం కొడుకునే హతమార్చారు. అంతటితో ఆగకుండా అనారోగ్యంతో మరణించారని హత్య కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నించారు. అయితే మనవడి మరణం పై తాతకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కసాయి తల్లిదండ్రుల హత్య కుట్ర బయట పడింది. రాజంపేట రూరల్ సిఐ ఎస్. అలీ వివరించిన మేరకు, ఎఫ్ ఐఆర్ మేరకు హత్యకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. రాజంపేట మండలం పోలి గ్రామానికి చెందిన గౌనిపురి లక్ష్మీనరసరాజు, లలితములకు ఇద్దరు సంతానం. పెద్ద కుమారుడైన చరణ్ కుమార్ రాజు కొంతకాలం కువైట్లో ఉండి తర్వాత గ్రామానికి వచ్చాడు .ప్రస్తుతం రాజంపేట యమహా షోరూంలో పని చేస్తున్నాడు. చెడు వ్యసనాలకు లోనయ్యాడు. అంతేకాదు తాగి వచ్చి పడిపోవడం ఊర్లో అందరి దృష్టిలో కుటుంబానికి చెడ్డ పేరు వస్తుందని తల్లి లలితమ్మ బాధపడుతూ ఉండేది. కొడుకును మందలిస్తుంటే ఆమెపైనే అనుమానాలు వ్యక్తం చేస్తూ అభాండాలు వేసేవాడు. గ్రామంలో లలితమ్మకు ఇది తల దించుకునేలా చేసింది. కొడుకు ఇలాగ ఉంటే గ్రామంలో తమ కుటుంబం తలెత్తుకోలేదని కువైట్ లో ఉంటున్న భర్తకు ఫోన్ ద్వారా తెలియజేసింది. వెంటనే భర్త నరసరాజు ఈనెల 12న గ్రామానికి



హత్యకు గురైన చరణ్‌కుమార్



హత్య వివరాలు వెల్లడిస్తున్న రాజంపేట రూరల్ సీఐ

చేరుకున్నాడు. 13వ తేదీ పండగ రోజు రాత్రి చరణ్ కుమార్ రాజు బాగా తాగి మద్యం మత్తులో ఇంటిముందు గేటు వద్ద పడిపోయాడు. కొడుకును అందుకు కొడుకు తల్లిదండ్రులు కొడుకు మధ్య వాగ్వాదం మద్యం మత్తులో ఉన్న కొడుకును ఇంట్లోకి తీసుకువెళ్లారు. అప్పటికే కొడుకు మీద కసి ఉన్న లలితమ్మ ఎలాగైనా మట్టు పెట్టాలని భర్తకు నూరిపోసింది. లలితమ్మ కొడుకు రెండు కాళ్ళు టవల్‌తో కట్టేసి గట్టిగా అదిమి పట్టుకొనగా, తండ్రి నరసరాజు చరణ్ కుమార్ రాజు టవల్తో గొంతుకు గట్టిగా చుట్టి ఊపిరి ఆడకుంగా బలంగా బిగించి ముద్దాయిలు చంపినట్లు పోలీసులదర్యాప్తులో బయటపడింది. హత్య విషయం బయటకు పోకుండా తల్లిదండ్రులు తమ కొడుకు అనారోగ్య కారణంగా చనిపోయినట్లు గ్రామంలో పుకార్లు పుట్టించారు. గాయాలను దాచి ఖననం చేయాలని ఈ విషయం ఆ నోట ఈ నోట పడి చరణ్ కుమార్ రాజుకు వరుసకు తాత అయిన చెర్లోపల్లికు చెందిన పోసలదేవి వెంకట నరసరాజు అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. మన్నూరు పోలీసులు జరిగిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఉన్నతాధికారుల ఉత్తర్వు మేరకు కేసు నమోదు చేసుకునిదర్యాప్తు చేశారు. విచారణలో కొడుకుని చంపినట్లు నరసరాజు, లలితమ్మలు అంగీకరించారు. ఈ మేరకు ఇరువురిని పోలి చెరువుకట్ట వద్ద అరెస్ట్ చేసి నేరానికి ఉపయోగించిన టవలును పంచాయతీ దారుల సమ్నక్షలో సీజ్ చేసినట్టు సిఐ అలీ తెలిపారు.

# వైభవంగా గ్రామోత్సవం



**దువ్వూరు, జనవరి 15, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో సంక్రాంతి పండుగ సంధర్భంగా కనుమ రోజున బుధవారం శ్రీ సీతా రామ లక్ష్మణ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. పాత దువ్వూరులోని శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో ఉత్సవ విగ్రహాలను అలంకరణతో తొట్టి మెరవని ద్వారా విద్యుత్ దీపాలతో అలంకరించి దేవాలయం నుండి పుల్లారెడ్డి పేట డిగ్రీ కాలేజి ఆట స్థలంలోకి వెళ్లి అక్కడ పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నీలాపురం, ఇడమడక, గొల్లపల్లె తదితర గ్రామాల్లో కూడ గ్రామోత్సవాలను నిర్వహించారు. అన్ని చోట్ల ఎస్ఐ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. మూడు రోజుల సంక్రాంతి పండుగను ప్రజలు సుఖ సంతోషాలతో చేసుకున్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు... వైభవంగా చిట్లాకుప్పలకు నిప్పులు



గోవుకు అలంకరించిన దృశ్యం



గోపూజ చేస్తున్న దృశ్యం



చిట్లాకుప్పకు నిప్పుపెట్టిన దృశ్యం

**మదనపల్లె, జనవరి 15 ప్రభాతవార్త :**

సంక్రాంతి పండుగ సంబరాలను హిందువులు సోమ, మంగళ, బుధవారం మూడు రోజులు పాటు ఘనంగా జరుపుకొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వేకువజామునే ఆడపడుచులు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి రంగురంగుల ముగ్గులను వేశారు. ఉపవాసాలు ఉండి పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం వేకువజామున బోగిమంటలు వేసుకొన్నారు. మంగళవారం ఉపవాసాలతో ఆలయానికి వెళ్ళి పూజలు నిర్వహించారు. అదే రోజు మహిళలు ప్రత్యేకంగా పొయ్యిలు ఏర్పాటు చేసి పాలు పొంగించి తీపి పొంగళ్ళు చేశారు. పొంగళ్ళను అందరికి పంచిపెట్టారు. పలు రకాల పిండి వంటలను వండి ఆరగించారు. బుధవారం పశువుల పండుగను ఘనంగా నిర్వహించారు. పశువులను రంగులతో కొమ్ములను అలంకరించి, బుడ్డలు కట్టారు. గ్రామం పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్ళారు. సాయంత్రం కాటంరాజు గుడికి తీసుకెళ్ళి అక్కడ చిట్లాకుప్పలు వేసి రగులుతున్న అగ్గి చుట్టూ ఆవులను తిప్పారు. స్థానిక పూజారులు హాజరైన వారికి ప్రసాదాలు పంచిపెట్టారు. ఆవులు, ఎద్దులు రోగాలు రాకుండా తీర్థాలు, వేప పిండితో తయారు చేసిన అన్నం ముద్దను పంచిపెట్టారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించుకొని ఇంటికి చేరుకొని అలంకరణలో ఉన్న పశువులను గాటిల్లో కట్టి పచ్చిమేత వేశారు. పితికిప పుకూర, దోసెలు వండి రుచురుచులతో తిన్నారు. శాఖాహారం కూడా వండి తిన్నారు. మహిళలు గొబ్బియాల్లో..గొబ్బియాల్లో అంటూ ఇంటింటా వెళ్ళి దానధర్మాలు చేయాలని పాటలు పాడారు. దూడూ బసవన్నను అక్కడక్కడా తిప్పారు. పలు గ్రామాల్లో ఈ పండగ అత్యంత వైభవంగా నిర్వహించుకొన్నారు. శ్రీవారినగర్‌లోని గోవర్ధనగిరి వద్ద ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా చిట్లాకుప్పను పేర్చి నిప్పుపెట్టి ఆవులను చిట్లాకుప్ప చుట్టూ ప్రదక్షణలు చేయించారు. మడికయ్యల శివాలయంలో అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు జరిపారు. పాడిఆవుల అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో రైతులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల, జనవరి 15, ప్రభాతవార్త :**



శిల్పారామంలో సంక్రాంతి, కనుమ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. శ్రీ రాజా కళా నిలయం ఆద్వర్యంలో వారి చిన్నారులు సాంప్రదాయ నృత్యాలతో ప్రేక్షకులను ఎంతగానో అక్కట్టుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణ పాల్గొన్నారు. చిన్నారులు వేయినామాల వాడ వేంకటేశుడు, సంక్రాంతి వచ్చిందే తుమ్మెద పాటకు వేసిన నృత్యం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రేక్షకుల చిన్నారులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, పరిపాలన అధికారి సుధాకర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పులివెందులలోని ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌లో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లె కళాతరంగని సంస్థ మాస్టర్ రాజేష్‌బాబు నిర్వహించు నృత్య ప్రదర్శనలో భాగంగా మహాగణపతి, గొబ్బియలు పొంగళ్ళు, గోదారి గట్టు మీద, వన్నెలాడి మొదలగు జానపద పాటలకు నృత్యప్రదర్శన చేశారు. ఈ పాటలు ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమం అనంతరం కళాకారులకు పరిపాలన అధికారి సుధాకర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి బి. సుధాకర్ మరియు సీనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్ రెడ్డి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కనుమ పండుగకు అలరించిన నృత్యాలు

**కడప కార్పొరేషన్ జనవరి 15 ప్రభాతవార్త:**

కనుమ పండుగ సందర్భంగా బుధవారం కడప శిల్పారామంలో మిస్పా మూవీ సహకారంతో సాంస్కృతి కళా వేదిక మీద చిన్నారులు ఆటపాట డాన్సులతో ప్రేక్షకులను అలరించినాయి. శాస్త్రీయ, జానపద నృత్యాలు, సినీ స్టఫ్ లతో అదరగొట్టారు. హరిదాసులు, చిలక జోష్యం, కామెడీ షోలు ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో ఏపీ రీజినల్ మేనేజర్ భువనేశ్వర్ రావు, శిల్పారామం పరిపాలన అధికారి పి.శివ ప్రసాద్ రెడ్డి, ఫీల్డ్ సూపర్ వైజార్ మధుసూదన్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**మైదుకూరు జనవరి,15: ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీన జిల్లా పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సన్వయంతో ఏర్పాట్లను పకడ్బందీగా చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం మైదుకూరు నందు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లపై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18న మైదుకూరు కు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు పట్టణ ప్రాంతంలో పర్యటించనున్నారని అన్నారు. ఈ సందర్భంగా అన్ని కార్యాలయాలు, కార్యాలయ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అందుకు సంబంధించి ఆయా జిల్లా అధికారులు నివేదికలను తయారు చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, విజయవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు.తొలుత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలిసి సభా వేదిక ప్రాంగణం, హెలిపాడ్, డంపు యార్డ్ లను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి పర్యతించి అధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మాధవరంలో చోరీ

### - పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితురాలు

**సిద్దవటం, జనవరి 15, ప్రభాతవార్త:**
సిద్దవటం మండలంలోని మాధవరం గ్రామం పార్వతీపురం రోడ్డు నెంబర్-4 నందు ప్రభుత్వ బీసీ హాస్టల్‌లో వంట మనిషిగా విధులు నిర్వహిస్తున్న పెంచలమ్మ గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు 10 తులాలు బంగారు, రూ.36వేలు నగదు చోరీకి పాల్పడ్డారు. బాధితురాలు పెంచలమ్మ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. శనివారం రాత్రి మా అత్త నరసమ్మ అనారోగ్యం కారణంగా కడప ప్రైవేటు వైద్యశాలలో వైద్యం తీసుకుంటుందని విషయం తెలుసుకొని వెళ్లామని మా ఇంటి ఎదురుగా నివాసమున్న మల్లమ్మ వాళ్ల సోమవారం ఉదయం 7 గంటలకు మాకు ఫోన్ ద్వారా మీ ఇంటి తాళాలు తీసి ఉన్నాయని సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. వందకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశామని సోమవారం స్థానిక పోలీసులు విచారించారని దొంగతనానికి పాల్పడ్డ వారిని నిర్ధారించి మాకు న్యాయం చేయాలని ఆమె అన్నారు. ఏఎస్సై సుబ్బ చంద్ర వివరణ కోరగా బాధితురాలు పెంచలమ్మ మంగళవారం ఫిర్యాదు చేశారని ఒంటిమిట్ట మండల ఇన్‌ఛార్జి ఎస్సై శివప్రసాద్ ఆధ్వర్యంలో బాధితురాలు ఫిర్యాదు మేరకు విచారిస్తున్నామన్నారు.

## ఘనంగా గుండ్లకుంటలో పార్వేట ఉత్సవం

**జమ్మలమడుగు, జనవరి 15, ప్రభాతవార్త:**
గుండ్లకుంట గ్రామంలో ఘనంగా పార్వేట ఉత్సవం నిర్వహించడం జరిగింది. తన స్వగ్రామంలో పార్వేట ఉత్సవానికి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి సమేత శ్రీదేవి భూదేవి అమ్మవార్ల పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పేరమ్మగారిపల్లెలో విషాద ఛాయలు

**కాశినాయన, జనవరి 15, ప్రభాతవార్త**



పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె డిగ్రీ కళాశాల వద్ద కారు, బైక్ ఢీ డి కొనడంతో పేరమ్మ గారి పల్లెకు చెందిన సురేష్ అనే యువకుడు మృతి చెందడం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం ద్వారా ప్రభుత్వ హాస్పిటల్ కి తరలింపు సమాచారం తెలుసుకున్న పోరుమామిళ్ల పోలీస్ అధికారులు విచారణ చేపట్టారు. ఇతనకు వివాహమై ఆరు నెలలకు కావస్తుందని కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం చేయడానికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా సంక్రాంతి పండుగ



**చిన్నమండెం జనవరి 15 ప్రభాతవార్త:**
మండలంలోని అన్నిగ్రామాలలో సంక్రాంతి పండుగను ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో రంగు రంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలను పెట్టి వివిద రకాల పూలతో అలంకరించారు. భోగి మంటలు వేసి సంబరాలు జరుపుకొన్నారు. బుదవారం కనుమ పండుగ సందర్భంగా రైతులు పశువులను సుందరంగా అలంకరించి గొప్ప వేడుకగా మెరవని తీసి చిట్లాకుప్పలకు నిప్పంటించి ప్రదక్షణలు చేసారు. ప్రతి ఇంటిలో రక రకాల వంటలతో బంధు మిత్రులతో కలసి ఆనందంగా జరుపుకొన్నారు.

## సంక్రాంతి సంబరాలు విజయవంతం

**కడప కార్పొరేషన్ జనవరి 15 ప్రభాతవార్త:**



కని విని ఎరుగని రీతిలో ప్రవాసాంధ్ర రెడ్డిస్ అసోసియేషన్ నిర్వహించిన సంక్రాంతి సంబరాలు విజయవంతమయ్యాయని వైసీపీ నాయకులు ఏపీ ఎన్ఆర్టిఎస్ మాజీ డైరెక్టర్ బి హెచ్.ఇలియాస్ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, వైకాపా ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇన్చార్జ్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమానికి మొదటిసారి వేలాది మంది తరలి రావడం జరిగిందన్నారు. ప్రవాసాంధ్ర రెడ్డీస్ అసోసియేషన్ కువైట్ అధ్యక్షులు నాయిని మహేశ్వర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు ఉమ్మడి వెంకటసుబ్బారెడ్డి, కువైట్ వై.ఎస్.ఆర్.సి.పి కన్వీనర్ మమ్మడి బాలి రెడ్డి, సిద్దవాటం జడ్పిటిసి మెంబర్ రమణా రెడ్డి, కొమ్మిరెడ్డి సురేందర్ రెడ్డి, మన్నూరు చంద్రశేఖర్ రెడ్డి, దరిశా రవికిరణ్ కుమార్ రెడ్డి, పల్లి సుబ్బరామి రెడ్డి పాల్గొన్నారు.

## కల్తీ మటన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

**బద్వేల్ అర్బన్, జనవరి 15 ,ప్రభాత వార్త**



పట్టణ పరిధిలోని సిద్ధవటం రోడ్డులో గల మాంసపు దుకాణాలను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి బుధవారం పరిశీలించారు. కల్తీ మాంసం అమ్ముతున్న నాలుగు షాప్ లకు కలిపి 12000/ జరిమానా విధించడం జరిగింది. కల్తీ మాంసం అమ్మడం మరోసారి జరిగితే షాపు సీజ్ చేయడం జరుగుతుందని షాప్ యజమానులను హెచ్చరించారు. అలాగే జంతువధశాల నందు పరిశుభ్రంగా వుండాలనీ, కొందరు నేలపైన పట్ట వేసి మటన్ అమ్మడం జరుగుతుంది. నెలపైన పట్ట వేసి అమ్మరాదనీ తదితర సూచనలు ఇచ్చారు. అలాగే మాంసపు దుకాణాల వద్ద తప్పక ధరల పట్టిక అమర్చవలెననీ, అనారోగ్యకరమైన జంతుమాంసం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదనీ, అట్లు చేసిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, షాప్ ల యందు అపరిశుభ్రంగా వుంచుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య సిబ్బంది గురుప్రసాద్, నాగేష్, ప్రసాద్, రవి పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయం

**బద్వేలు అర్బన్, జనవరి 15 ప్రభాతవార్త**
పారిశుద్ధ కార్మికుల సేవలు అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, లెక్చరర్ సుధాకర్‌లు కొనియాడారు. పండుగ పూట కూడా పారిశుద్ధ సేవలను నిర్వహిస్తూ పట్టణంలో పరిశుభ్రతపై తమ వంతు బాధ్యతను ఎంతో నిబద్ధతతో పాటిస్తున్న పారిశుద్ధ కార్మికుల సేవలను వారు కొనియాడారు ప్రతిరోజు క్రమం తప్పక విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ప్రిన్సిపల్ కార్మికులను సేవలు అభినందనీయమన్నారు. వారే లేకపోతే పట్టణ పారిశుద్ధ్య పరిస్థితి అగమ్య గోచరంగా ఉంటుందని, పట్టణ పరిశుభ్రతలో కార్మికులదే ప్రధాన పాత్ర అని తెలియజేశారు. వారి సేవల గురించి ఎంత చెప్పినా తక్కువేనని తెలిపారు. అనంతం పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించారు.



## విజేతలకు బహుమతులు పంపిణీ



**వేంపల్లి, జనవరి 15, ప్రభాతవార్త :**
వేంపల్లె బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరీదేవి ఆలయం వద్ద ముగ్గుల పోటీలు అలరించాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బలిజ సంఘం అధ్యక్షులు నంబూరు కుల్లాయప్ప, కటిక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల హరివిల్లులు వేశారు. ముగ్గుల పోటీల్లో కాంగ్రెస్ నాయకులు తులసి రెడ్డి సతీమణి నరెడ్డి అలివేలమ్మ మాధురి, బాలం చైతన్య లక్ష్మి, పచ్చిపులుసు ప్రవీణ, పుల్లగూర సుప్రజ, నక్కా సర్వస్వతమ్మ, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. దీంతో మొదటి బహుమతి కే. సంయుక్త, ద్వితీయ బహుమతి కే. అనూష, తృతీయ బహుమతి నక్కా స్వాతి, నాలుగో బహుమతి ముక్కా వాణి, ఐదవ బహుమతి యారవ నాగలక్ష్మి దక్కించుకున్నారు . పోటీల్లో పాల్గొన్న అందరికీ కన్ స్లేషనల్ బహుమతులును అందజేశారు. దీంతో ఆ ప్రాంతమంతా సంక్రాంతి నెలకొంది .సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు , రాచినేని వేణుగోపాల్ లు ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, రంగయ్య, పాలకమండలి సభ్యులు, పద్మ రాజ్ కుమార్, సిద్ధారెడ్డి,కోలా మారుతీ, రాజారామ్, బాలం సుబ్రహ్మణ్యం, తిరుమల శెట్టి రవి, ముత్యాల రమేష్ బాబు, బాలం హరి,యడాల కృష్ణ, ఆరుసెర్ల సుబ్బరాయుడు, నల్లగు నిత్యానంద, నామా చంద్రమోహన్, ఎద్దుల ప్రసాద్, మహిళా మండలి అధ్యక్షురాలు రత్నాలమ్మ పాల్గొన్నారు.

## కనుమ వేడుకల్లో పాల్గొన్న తులసిరెడ్డి



**వేంపల్లి, జనవరి 15, ప్రభాతవార్త :**
సంక్రాంతి, కనుమ పండుగను వేంపల్లిలో అమ్మ అనాధ ఆశ్రమంలో నిర్వాహకులు వెంకటసుబ్బయ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, రంగయ్య, మాధురిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ సహకారం లేకుండా గత 28 సంవత్సరాలుగా వెంకట సుబ్బయ్య వృద్ధుల అనాధ ఆశ్రమాన్ని నడపడం గొప్ప విషయమని తులసి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, నాగరాజు, వెంకటేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**వేంపల్లి, జనవరి 15, ప్రభాతవార్త :**
సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా, సంబరంగా జరుపుకోవాలని కడపజిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లి పట్టణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. చింతలమడుగు పల్లె గ్రామంలో ఎద్దులతో బండలాగుడు పోటీలు నిర్వహించారు. చింతలమడుగు పల్లె గ్రామానికి చెందిన సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి, నల్లమేకల రామాంజనేయులు ఆధ్వర్యంలో జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన వారికి ఆయన బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి గా దరిగె సుధాకర్‌కు రూ.5000, రెండవ బహుమతిగా కె. వెంకటరమణ రూ. 4000, మూడవ బహుమతిగా కె. శివకు రూ.4000 బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె, చింతలమడుగు పల్లె గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వైభవంగా సంక్రాంతి సంబరాలు

**చిట్వేలి, జనవరి 15,ప్రభాతవార్త:**



హిందువుల అతి పెద్ద పండుగయిన సంక్రాంతి సంబరాలను మూడు రోజులు పాటు చిట్వేలి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వైభవంగా నిర్వహించారు. భోగి మంటలతో సోమవారం ఏకుజమున సంక్రాంతి పండుగ మొదలైంది. ముంగిళ్లలో రంగులతో కూడిన రంగవల్లులు సంక్రాంతికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఇంట ప్రత్యేక పిండి వంటలు గుమగుమలాడాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన బంధువులతో పల్లెలు కళకళలాడాయి. నువ్వుల నూనెతో తలంటు స్నానం చేసి కొత్త బట్టలు ధరించి పిల్లలు పెద్దలు పండుగ ఆనందాన్ని వ్యక్తపరిచారు. సాయంత్రం చిన్న పిల్లలకు భోగి పండ్లు, చిల్లర నాణ్యాలు, పువ్వులతో కూడిన దీవెనలను పెద్దలు అందించారు. మంగళవారం మకర సంక్రమణంతో మకర సంక్రాంతి మొదలయ్యింది. ఉత్తరాయణ పుణ్యకాలం కోసం మధ్యాహ్నం సుమారు మూడు గంటల వరకు వేచి ఉండి నిష్టతో తమ కుటుంబ పెద్దలకు ప్రత్యేక పూజలు చేశారు. బుధవారం మానవులతో మమేకమై అహర్నిశలు శ్రమించే పశువులను గౌరవిస్తూ కనుమ పండుగను కనుల విందుగా చేపట్టారు. పశువులకు రంగుల పులిమి ప్రత్యేకంగా అలంకరించారు. ఆడపడుచులు మహిళలు పండుగ నెల మొదలు ప్రతినిత్యం చేపట్టిన గొబ్బెమ్మ ప్రతిమలను తమ తమ గ్రామాలలో విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రాంగణంలో కోలాటాలు చెక్కభజనలు గొబ్బెమ్మ పాటలతో సంతోష సంబరాలను నిర్వహించారు. పల్లెల్లో యువత సంప్రదాయ వస్త్రాలను ధరించి గ్రామ సమైక్యతను చాటుతూ దేవాలయాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతోషాలను వ్యక్తపరిచారు.

## వైసీపీ పునర్ వైభవాన్ని తీసుకొస్తాం

**చిట్వేలి, జనవరి 15, ప్రభాతవార్త:**
వైసీపీ పార్టీకి గత వైభవాన్ని తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని పార్టీ జిల్లా వింగ్ అధ్యక్షుడు ఎలగచర్ల శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ క్రమంలో భాగంగా బుధవారం మండల వైసీపీ నాయకుడైన ఉమామహేశ్వర్ రెడ్డిని కలిసి పార్టీ విధివిధానాల గురించి చర్చించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్టంగా బలపడేందుకై యువత తోడ్పాటే కీలకమని, యువతను కలుపుకొని ముందు కెళతామని తెలిపారు. తన పదవికి దోహదపడిన ఉమామహేశ్వర్ రెడ్డికి శాలువా,పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో చిట్వేలి గ్రామ వైసిపి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## గొబ్బెమ్మ వెంబడి అలరించిన కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలు





**బద్వేల్ అర్బన్ జనవరి 15 : ప్రభాతవార్త :**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధి సిద్ధవటం రోడ్ 21,22, వార్డు గాంధీ నగర్ లో సంక్రాంతి వేడుకలను కాలనీవాసుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, గత మూడు రోజులు పాటు గౌరమ్మ కు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి చివరి రోజు బుధవారం కాలనీవాసుల ఆధ్వర్యంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను కోల్నాట మాస్టర్ వల్లేర వారి పల్లకి చెందిన వెంకీ మాస్టర్ ఆధ్వర్యంలో కోలాటాన్ని వైభవంగా నిర్వహించుకుంటూ గౌరమ్మను నిమగ్న కార్యక్రమాన్ని కనుల పండగగా పురవీధులలో గ్రామోస్తవం నిర్వహించి అడుగడుగునా గౌరమ్మకు భక్తులు కొబ్బరికాయ సమర్పించుకొని తమ భక్తి చాటుకున్నారు, అలాగే మున్సిపాలిటీ పరిధి అపరాధి వీధి ,మంగళ కాలనీతో పాటు పలు ప్రాంతాలలో గౌరమ్మకు వివిధ రకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు, సంక్రాంతి పండగ సందర్భంగా బంధుమిత్రులందరూ కలిసి పలు కాలనీలలో తెల్లవారుజాము నుండే వివిధ రకాల ప్రత్యేక వంటకాలతో తయారైన పండగ సాయంత్రం గౌరమ్మను కనుల పండగగా నిమగ్న కార్యక్రమాన్ని తరలించడంలో విశేష సంఖ్యలో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో గాంధీనగర్‌కు చెందిన భూమి రెడ్డి ఓబుల్ రెడ్డి, మాచునూరు కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య ,నాగిరెడ్డి తోపాటు పలువురు కాలనీవాసులు పుర ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అంబరానంటే విధంగా సంక్రాంతి వేడుకలు

**బద్వేల్ అర్బన్ జనవరి 15 ప్రభాతవార్త :**



పట్టణంలోని సంక్రాంతి పండగ పురస్కరించుకొని వాసవి క్లబ్ అధ్యక్షులు అనుమల శెట్టి సిద్దయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి ల ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పట్టణంలోని పలువురు చిన్నారులకు పతాంగుల పోటీలను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు సిద్దయ్య వనిత క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా బద్వేల్ పట్టణంలో పలువురు చిన్నారులకు ఉత్సాహంగా ఉండేందుకు వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అనేక క్రీడా కార్యక్రమాలను నిర్వహించి వారికి బహుమతులను అందజేయడం జరిగిందన్నారు, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలే కాదని విద్యార్థులను ప్రోత్సహించే విధంగా అనేక క్రీడా కార్యక్రమాలను కూడా నిర్వహించి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తూ సంక్రాంతి విశిష్టతను తెలియజేయడం జరిగిందని వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక్ష సంగం అధ్యక్షులు కే,వి సుబ్బారావు, వాసవి క్లబ్ సెక్రటరీ బచ్చు వెంకట సందీప్ కుమార్, వనిత క్లబ్ సెక్రటరీ వసుంధర, కోశాధికారి ఉరిమి పద్మావతి, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, మాజీ వాసవి క్లబ్ అధ్యక్షులు మేధాహాళ్ భార్గవ్, తిరివిది మురళి, నాగార్జున, నేలపాటి గోవిందయ్య, పెసల సుధాకర్, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు, వాసవి వంట క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**బద్వేల్ అర్బన్, జనవరి 15 ప్రభాతవార్త**



క్రీడలు శారీరక మరియు మానసిక ఉల్లాసకానికి ఎంతగానో దోహదపడతాయని మాజీ కూడా చైర్మన్ సింగసాని గురుమోహన్ పేర్కొన్నారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని దర్గా వీధిలో కబడ్డీ టోర్నమెంట్ ను ఆర్గనైజింగ్ టీం సభ్యులు శివకుమార్, సాయికృష్ణ, వంశీ, డబ్బుగొట్ల వెంకటేష్ , కొమ్ము రాజు ఆనంద్, పేట్ల సుదర్శన్ ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించడం అభినందనీయమన్నారు. అలాగే క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని, ఆటలు మనలో స్ఫూర్తిని నింపేలా ఉండాలని సూచించారు. ఈ కబడ్డీ టోర్నమెంటులో విజేతలకు మొదటి బహుమతి : 10,116/ పెసల విజయ్ కుమార్,బైన బోయిన శివకుమార్ ,గణమంతు వెంకటేష్ లు సహ కారం అందించగా, రెండవ బహుమతి : 5,116/ పెద్ది మెన్స్ వేర్ పెద్ది సుధాకర్ ,మూడవ బహుమతి : 3,116 కుచ్చేటి వెంకటసుబ్బయ్యలు స హకారంతో బహుమతులను అందజేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో క్రీడాభిమానాలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దాదా పీర్ నరసింహ, దర్గా వీధి ప్రాంతం పలువురు పెద్దలు పాల్గొన్నారు

## సమాజంలో అసమానతల్ని తొలగిస్తూ..



**రాజకీయాలంటేనే ప్రజలతో మమేకమవడం. క్షేత్ర స్థాయిలోకివెళ్లినప్పుడే ప్రజలు కష్టాలు, అవసరాలు తెలుస్తాయి. ఓ దేశాధినేతగా అప్పుడే వాటికి పరిష్కారం చూపగలం.. థాయ్‌ల్యాండ్ కొత్త ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా అనుసరించే సిద్ధాంతమిదే! 37 ఏళ్లకే ప్రధాని పీఠాన్ని అధిష్ఠించిన ఆమె.. ఆ దేశ చరిత్రలోనే అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించింది. రెండేళ్ల క్రితం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన ఆమె.. గతేడాది థాయ్‌ల్యాండ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిండు గర్భంతోనే ఎన్నికల ప్రచారకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పుడు ప్రధానిగా దేశంలో సానుకూల మార్పులు తీసుకురావడమే తన లక్ష్యమంటోన్న ఈ బ్యూటిఫుల్ పిఎం గురించి తెలుసుకుందాం..**

**ఎన్నిమిదేళ్లకే డిసైడయ్యా!....** షినవత్రా బ్యాంకాక్‌లో పుట్టిపెరిగింది. పొలిటికల్ సైన్స్ సోషియాలజీ, ఆంత్రోపాలజీ విభాగాల్లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె. ఇంగ్లండ్‌లోని 'సర్రే యూనివర్సిటీ' ఉంచి ఇంటర్నేషనల్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో ఎమ్మెస్సీ డిగ్రీ చదివింది. ఆమెది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఆమె తండ్రి తక్సిన్ షినవత్రా 2007లో 'ఫ్యూ థాయ్ పార్టీ'ని స్థాపించారు. అప్పుడు షినవత్రా వయసు ఎనిమిదేళ్లు. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తన తండ్రిని చూసి ప్రేరణ పొందిందామె. నా ఎనిమిదేళ్ల వయసులో మా నాన్న రాజకీయాల్లోకొచ్చారు. ఆయన్ని చూశాక నేనూ ఇదే రంగంలోకి రావాలనుకున్నా. అలా ఆ క్షణం నుంచే నాకు రాజకీయాలతో విడదీయలేని అనుబంధం ఏర్పడింది. అంటూ ఓ సందర్భంలో పంచుకుంది షనవత్రా. తక్సిన్ 2001-2006 వరకు థాయ్‌ల్యాండ్ ప్రధానిగా పనిచేశారు. అంతేకాదు.. షనవత్రా మేనత్త యింగ్లక్ షినవత్రా కూడా రాజకీయ నాయకురాలే! 2011-2014 వరకు ప్రధానిగా కొనసాగిన ఆమె. ఆ దేశ తొలి మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇలా బలమైనకుటుంబ రాజకీయ నేపథ్యమే షినవత్రాను పిన్న వయసులోనే పాలిటిక్స్‌లో చేరేలా ప్రోత్సహించింది.

**నిండు గర్భంతోనే....** చదువు పూర్తైనప్పట్నుంచి థాయ్‌ల్యాండ్ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తోన్న షినవత్రా.. ఎన్నికల సమయంలో తన తండ్రి పార్టీకి పూర్తి మద్దతు తెలిపేది. తన తండ్రి తరఫున ప్రచార కార్యక్రమాలూ నిర్వహించిందామె. అంతేకాదు. గతేడాది సార్వత్రిక ఎన్నికలు జరిగినప్పుడు షినవత్రా నిండు గర్భిణి. అయినా.. ప్రచార కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంది. ఇక ఎన్నికలకు రెండు వారాల సమయం ఉండగానే కొడుక్కి జన్మనిచ్చిన ఆమె. చంటి బిడ్డను ఇంట్లో వదిలి జాలింతగానే ఎన్నికల ప్రచారంలో పాలుపంచుకుంది. అలా అప్పుడు ఆమె పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగింది. 2022లో 'ఫ్యూ థాయ్ పార్టీ' అధ్యక్షురాలిగా నియమితురాలైన షినవత్రా. తాజాగా ఆ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం 37 ఏళ్లున్న ఆమె. ఆ దేశ అతి పిన్న ప్రధానిగా, రెండో మహిళా ప్రధానిగా చరిత్ర సృష్టించారు. ఇటీవలే ఆ దేశంలో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి తెర దించుతూ అక్కడి పార్లమెంట్‌లోని దిగువ సభ షినవత్రాకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ప్రముఖ వ్యాపారవేత్త అయిన పిటాకా సుక్సావత్‌ను వివాహమాడిన సినవత్రా ప్రస్తుతం ఇద్దరు పిల్లల తల్లి.



**17 ఏళ్లకే పార్ట్‌టైమ్ జాబ్..** రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ మంత్రిగా పనిచేయకుండా నేరుగా ప్రధాని పదవికి ఎంపికవడమనేది అరుదు. తాజాగా ప్రధాని పగ్గాలందుకొని అలాంటి అరుదైన ఘనతే సాధించారు. షినవత్రా. రెండేళ్ల తన రాజకీయ ప్రయాణంలో ఆమె ఎప్పుడూ ఎమ్మెల్యేగా, ఎంపిగా పనిచేయలేదు. అయినా నేరుగా ప్రధాని పదవిని అధిరోహించారంటే ప్రజల్లో ఆమెకున్న మద్దతు, ఆమె చూపిన సేవా గుణమే కారణమని చెప్పవచ్చు. ఉన్నత విద్యావంతురాలైన ఆమె. దేశంలో ఉన్న అవినీతిని అతమొందించాలని, ఆర్థిక అవకాశాల్ని మెరుగుపరచాలని, సమాజంలోని అసమానతల్ని తొలగించాలని కంకణం కట్టుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లోనూ ఇవే అంశాల్ని ప్రజల్లోకి తీసుకెళ్లారామె. అంతేకా.. క్షేత్రస్థాయిలోకి వెళ్లినప్పుడే ప్రజల కష్టాలు, సమస్యలు,

## జ్ఞాపకశక్తి పెరగాలంటే..

**ఒకప్పుడు** పెద్దవాళ్లు మాత్రమే మతిమరపుతో బాధపడేవారు. ఇప్పుడలా కాదు. అందరికీ జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. దీనికి ఒత్తిడీ, ఆందోళనే ముఖ్య కారణం. యోగా, వ్యాయామాలతో చాలావరకూ ఒత్తిడి తగ్గుతుంది. మెదడు ఉత్సాహంగా పనిచేయాలంటే.. జీవనశైలి కూడా సరిగ్గా ఉండాలి. రాత్రి పదింటిలోపు పడుకుని ఉదయం ఐదింటికల్లా నిద్ర లేవాలి. దాంతో పాటు ఈ ఆహార పదార్థాలనూ క్రమం తప్పకుండా తింటుండాలి.


**CHANGE OF NAME**

I MITAYI SHAFI AHAMED (OLD NAME) D.NO. 7/1668-1, SHANTINIKETHAN HIGH SCHOOL, ANDHRA KESARI ROAD PRODDATURU ( TOWN & MANDAL),YSR DIST, AP. HERE CHANGE MY NAME AS MITAYI SHAFI AHAMAD ( NEW NAME) W/O MITAYI SHAIK PARVEEN BHANU,S/O MITAYI MAHAMMAD SAHEB LATE . HENCEFORTH I MAY BE CALLED AS MITAYI SHAFI AHAMAD.

# సంక్రాంతికి డుడు బసవన్న, కళాకారులు, హరిదాసులు ఎక్కడ?

మైదుకూరు, జనవరి 15, ప్రభాతవార్త:

ఏడాది పొడవునా మన కష్టంలో, వ్యవసాయంలో సాయం చేసే పశువులను పూజించే పండుగే కనుమ కానీ వ్యవసాయ పనిముట్లు ఆధునిక యంత్రాలు రావడంతో పశువుల కళ తప్పింది. గతంలో పెద్దలు కనుమ రోజు కాడి ఎద్దులకు ఎంతో అలంకరణతో పూజా కార్యక్రమాలతో అలంకరించి గంటలు కట్టి గలగల శబ్దంతో గ్రామంలో కుటుంబ సభ్యులతో సందడి చేసేవారు. ఆ కల తప్పింది. అంతేకాదు డు డు బసవన్న లేదు, కళాకారులు, హరిదాసులు గ్రామాల వెంట తిరిగి ఇంటింటికి తిరుగుతూ గ్రామాలలో సందడి చేసేవారు ఆ సందడి చాలావరకు కనుమరుగైనట్లు తెలుస్తోంది. ఇప్పుడున్న జనరేషన్ పిల్లలు చాలావరకు సెల్ ఫోన్లకే అంకితమై పోతున్నారు. పబ్జి గేమ్లు, వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్స్, అంతర్జాలం మాయలోకి వెళ్లి చుట్టూ ఉన్న ప్రపంచం వైపు చూడకుండా బంధువుల పలకరింపులు కరువై బంధాలు కనుమరుగవుతున్నాయి. ఇప్పటికైనా మన హిందూ సంప్రదాయాలు, పెద్దలు, పురోహితులు, గ్రామాలలో దేవాలయాల యందు సాయంత్ర వేళ మన సంస్కృతి సంప్రదాయాలు అనేక వాటిపై జాగృతం చేయకపోతే హిందూ సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఎంతో ఉంది.



జంగం దేవరలు

తలపైన ఫణిచక్రం కలిగిన కిరీటం, నుదుట విభూతి రేఖలు, చంకలో జోలె, ఒక చేతిలో ఇత్తడి గంట, మరో చేతిలో కర్ర. సంక్రాంతి రోజుల్లో వేకువ ఝామున శంఖం ఊదుతూ, గంటను మ్రోగిస్తూ, శివుని కీర్తిస్తూ జంగం దేవరలు ఊరంతా కలియ తిరుగుతూ, ప్రతి ఇంటి ముందు ఆగి గృహస్థులను దీవిస్తూ ముందుకు కదులుతారు. చరిత్ర లో కలిసిపోయిన విషయాల్లో ఇదొకటి!

## జంప్ రోప్ నందు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచూపిన ఇస్లామిక్ స్కూల్ విద్యార్థి ఆసియా

ప్రొద్దుటూరు, జనవరి 15, ప్రభాతవార్త:



పట్టణంలోని ఇస్లామిక్ స్కూల్ 6వ తరగతి విద్యార్థి పి. ఆసియా అంతర్జాతీయ స్థాయిలో జంప్ రోప్ నందు సత్తా చాటిందని పాఠశాల కరస్పాండెంట్ ఉమర్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి ఆసియా జంప్ రోప్ క్రీడలో ప్రతిభావంతురాలని, నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో గోల్డ్ మెడల్, మహారాష్ట్ర నాందేడ్ లో జరిగిన జాతీయ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించడంతో పాటు జనవరి 5 నుండి 8 వ తేదీ వరకు నేపాల్ దేశంలోని పోఖరాలో జరిగిన అంతర్జాతీయ స్థాయిలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించిందని వివరించారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆయనతో పాటు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాహిద్, పిఈటి హసీనా అభినందించడంతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహాన్ని ప్రశంసించారు.

## అతికారి కృష్ణ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆర్థిక సాయం



సిద్దవటం, జనవరి 15, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని సిద్దవటం, ఎస్.రాజంపేట, జంగాలపల్లె గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ నిరుపేదల కుటుంబాలకు కనుమ పండగ సందర్భంగా మంగళ, బుధవారాల్లో 600 కుటుంబాలకు మాంసకృతులు, కోళ్ల పంపిణీ నగదు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దుగ్గి తిరుపతయ్య మంగళవారం రాత్రి మాట్లాడుతూ మండలంలో ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు జనసేన పార్టీ నాయకులు కృష్ణ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించడంతో దళిత కుటుంబాలకు ఎంతో ఊరట లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు విజయ్, పసుపులేటి గంగయ్య, రత్నం, మైనార్టీ నేతలు గౌస్పీర్, మహబూబ్బాషా(బాబీ), జిల్లా హైస్కూలు చైర్మన్ నాగార్జున, వెంకటాద్రి(మస్తాన్), వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి పండుగ

ములకలచెరువు, జనవరి 15, ప్రభాతవార్త



మండలంలోని ప్రజలు మంగళవారం సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు, ప్రత్యేక పూజలతో ఘనంగా నిర్వహించుకోగా బుధవారం కనుమ పండుగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ పశువులను శుభ్రపరిచి అందంగా అలంకరించి పూజలు నిర్వహించి ఏడాది పొడవునా తన ఆర్థిక పరిపుష్టికి సహకరించిన గోమాతలకు పలు రకాల పంటలను నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పశువులను గ్రామాలలో ఊరేగింపు జరిపి చిట్లాకుప్ప వద్దకు తీసుకెళ్లి దాని చుట్టూ ప్రదక్షిణలు చేయించి కాటమరాజుకు ప్రత్యేక పూజలు నిర్వహించి రాబోయే రోజుల్లో పాడిపంటలతో బాటు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. పండగ సందర్భంగా పలు రకాల పిండి వంటలు వండుకొని పేదలకు దానధర్మాలు నిర్వహించారు. చిన్నారులు గాలిపటాలు ఎగురవేసి సంబరాలు చేసుకున్నారు.

## వైభవంగా కనుమ సంబరాలు

తంబళ్లపల్లె. జనవరి 15 ప్రభాతవార్త :



మండలంలోని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో రైతులు, ప్రజలు మంగళవారం సంక్రాంతి కన్నుల పండువగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. పండుగ సందర్భంగా రకరకాల పిండి వంటలు వచ్చిన బంధువులకు వడ్డించారు. బుధవారం కనుమ పండుగ గ్రామీణ ప్రాంత పాడి రైతులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే గంగిరెద్దు వారు గంగిరెద్దుల ఆటలతో సందడి చేశారు. ఉదయం నుండి రైతులు తమ పాడి పశువులను శుభ్రం చేసి ఈ ఏడాది పండిన పంటలకు చెందిన పల సాయంతో చేసిన ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగళ్ళు, వ్యవసాయ పనిముట్లు కు పూజలు నిర్వహించారు. అనంతరం పశువులను రంగురంగుల బెలూన్లు, పూలమాలలు అలంకరింపజేసి పురవీధుల్లో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. తదనంతరం ఊరి చివర కాటమరాజు ను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి సమీపంలో వేసిన చిట్లాకుప్పకు నిప్పంటించి దాని చుట్టూ పశువులను ఊరేగించి పశుసంపద తో బాటు పాడిపంటలతో సమృద్ధిగా పంటలు పండి అందరూ సంతోషంగా జీవించాలని కాటమరాజును కోరుకున్నారు. ఎన్నడూ లేని విధంగాఈ ఏడాది భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు కుటుంబ సభ్యులతో పాటు బంధు వర్గంతో గ్రామీణ కుటుంబాలు సంతోషంగా కళకళలాడాయి.

## పేద మహిళలకు చీరలు పంపిణీ చేసిన గన్నె

రాజంపేట అర్బన్ జనవరి 15 ప్రభాతవార్త

సంక్రాంతి సందర్భంగా మండలంలోనిమేకావారి పల్లి కాలనీ వాసులకు రాజంపేట మండల టిడిపి అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్య నాయుడు సోదరులు గన్నె లక్ష్మీనారాయణ, గన్నె సుదర్శన్, గన్నె అంజయ్యలు కాలనీవాసులందరికీ చీరల పంపిణీ చేశారు. మహిళలకు ఛీరల పంపిణీ, పురుషులకు ఆర్థిక సహాయం పట్ల కాలనీ వాసులు సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గన్నె సుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ తమ సంపాదనలో పండుగ రోజు తమ శక్తి మేరకు పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.



## నారాలోకేష్‌ను కలసిన పఠాన్‌ఖాదర్‌ఖాన్

మదనపల్లె, జనవరి 15 ప్రభాతవార్త :



రాష్ట్ర ఐటి, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ను మంగళవారం మాజీ సర్పంచ్, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు, తాజహోటల్స్ అధినేత పఠాన్‌ఖాదర్‌ఖాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి చిత్తూరుజిల్లా నారా వాండ్లపల్లెకు విచ్చేసిన మంత్రిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా నారాలోకేష్‌బాబు మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై పలు సూచనలు, సలహాలు చేశారు. ముస్లిం మైనార్టీలలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.

## 23న కనకదాస్ జయంతి ఉత్సవాలు

మదనపల్లె, జనవరి 15 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న రామతులసీ కళ్యాణ మండపంలో ఈనెల 23న శ్రీ కనకదాస్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర కురబ సంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. కనకదాస్ జయంతి ఉత్సవాలకు సంబంధించి ఆయన బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు రాష్ట్రంలో నూతనంగా ఎన్నికైన కురబ కుల ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పోరేషన్ ఛైర్మెన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. కనకదాస్ జయంతి ఉత్సవాలకు విచ్చేసి జయప్రదం చేయాలన్నారు.

## కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మదనపల్లె, జనవరి 15 ప్రభాతవార్త :

ఆటో, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం ములకలచెరువులో ఏఐటియుసి అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్నా ఇంతవరకు కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదన్నారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ వర్కర్లును వెంటనే రెగులర్ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఏర్పాటు చేయకపోవడం భాదాకరమన్నారు. ఎన్నో ఏళ్ళుగా పోరాటాలు చేసి సాధించుకొన్న సంక్షేమబోర్డును వెంటనే ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి తంబళ్ళపల్లె నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సలీంబాషా, వేణుగోపాల్‌రెడ్డి, రెడ్డిమౌళాలి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో యువకుడు మృతి

రామసముద్రం, జనవరి 15 ప్రభాతవార్త :



పెద్దకురప్పల్లె గ్రామ పంచాయితీ తిరుమలరెడ్డిపల్లె గ్రామానికిచెందిన వడ్డెర సురేష్‌బాబు(38) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. తిరుమలరెడ్డిపల్లె గ్రామానికి చెందిన వడ్డెర సురేష్‌బాబుకు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాదపడేవాడు. పలు ఆసుపత్రిల్లో చికిత్సలు అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యంకోసం మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగామెరుగైన వైద్యంకోసం తిరుపతి రుయాకు తరలిస్తుండగా డాక్టర్లు పరీక్షించి మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు కలరు. కూలిపనిచేసుకొని జీవించేవాడు. కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబం వీధినపడిందన్నారు. దీంతో తిరుమలరెడ్డిపల్లెలో విషాదచాయలు అలుముకొన్నాయి.

## కలికిరిలో ఘనంగా కనుమ పండగ

కలికిరి, జనవరి 15, ప్రభాతవార్త:

మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో బుధవారం కనుమ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే గోవులను శుభ్రం చేయించి గోపూజలు చేసి చిట్ల కుప్పల వద్దకు దప్పు వాయిద్యాలతో తీసుకెళ్లి పూజలు చేశారు. కాటమరాజు దేవునికి పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దీంతో మండలంలోని పంచాయతీలలో సంక్రాంతి పండగను విజయవంతంగా ప్రజలు జరుపుకున్నారు.

## గుండ్లూరులో ఊపందుకున్న ఉపాధి పనులు

కలికిరి, జనవరి 15, ప్రభాతవార్త:

మండలంలోని గుండ్లూరు పంచాయతీలో ఎంపీడీవో భానుమూర్తిరావు, ఏపీవో సుజాత పర్యవేక్షణలో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు ఊపందుకున్నాయి. పంచాయతీలోని బయపురెడ్డి చెరువులో ఫిష్‌ఫండ్ పెంపకం నిర్మాణ పనుల కోసం పంచాయతీలోని సుమారు 50 మంది కూలీలు ప్రతి రోజు ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్నారు. పంచాయతీల నుంచి పనులు లేవని వలస వెళ్లకుండా ఉపాధి హామీ పథకం అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలు కావాల్సిన పనులు పంచాయతీలోనే కల్పించడంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. దీంతో పాటు కూలీలకు సంబంధించి ఉపాధి హామీ పథకం పనులు సకాలంలో ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకుంటున్నారు. పనుల వద్ద కూలీలు ఇబ్బందులు పడకుండా మంచినీరు సౌకర్యం అధికారులు కల్పించారు. అదే విధంగా మండలంలో కూడా అని పంచాయతీల్లో ఏపీవో సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు పర్యవేక్షిస్తూ కూలీలకు పనులు కల్పిస్తున్నారు. దీంతో కలికిరి మండలంలో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు రవికుమార్‌రెడ్డి, రెడ్డిబాషా, మనోహర్, బొజ్జమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్లు సయ్యద్ సుల్తాన్, నరేష్, శేషాద్రి, శ్రీనివాసులు, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపల్లెలో సంక్రాంతి సంబరాలు

పీలేరు జనవరి 15 ప్రభాతవార్త :



నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పీలేరు కలికిరి వాల్మీకిపురం గుర్రంకొండ కలకడ కె.విపల్లి మండలాల్లోని ప్రజలు సంక్రాంతి సంబరాలను ప్రతి పల్లె పల్లెలో నిర్వహించుకున్నారు. మండలాలలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించు కుంటున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాలలో కొత్త అల్లుళ్లు, కొత్త కోడళ్ళతో మనవళ్ల మనవరాలు కుమార్తెలతో సంబరాలను నిర్వహించుకున్నారు. కొత్త బట్టలు ధరించి పిండి వంటలు చేసుకుని సంక్రాంతి సంబరాలను ప్రతి పల్లె పల్లెలో నిర్వహించుకున్నారు. మండలంలోని పలు గ్రామాలలో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించు కుంటున్నారు. సంక్రాంతి పండుగ మూడవ రోజైన కనుమ రోజున పశువులను అలంకరించి ఇట్లా కుప్పల వద్ద తీసుకెళ్లి వాటిని బళ్లారి దప్పుల మధ్య బెదిరించి కనుమ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.

## వెంకటేశ్వర స్వామి పార్వేట మహోత్సవం



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 15, ప్రభాతవార్త :

స్థానిక బొల్లవరంలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం పార్వేట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మూలవిరాట్లను నూతన పట్టు వస్త్రాలు, వెండి కవచాలు, పూల దండలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా రూపొందించిన వాహనం పై కొలువుదీర్చి ఆలయ సమీపంలోని మైదానంలో పార్వేట ఉత్సవాన్ని నిర్వహించారు. పార్వేట సందర్భంగా కుందేలును వదిలారు. ఈ వేడుకను తిలకించేందుకు బొల్లవరంతో పాటు పట్టణం, పరిసర గ్రామాల ప్రజలు చేరుకోవడంతో ఆ ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఈ సందర్భంగా ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం స్వామివారి గ్రామోత్సవం పురవీధులలో గోవిందనామ స్మరణల మధ్య జరిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కలకడ జనవరి 15 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని రాతిగుంటపల్లి పంచాయతీ ఎగువ బట్ట వాండ్లపల్లికి చెందిన మాజీ సర్పంచ్ రామ్మోహన(53) తన ద్విచక్ర వాహనంలో వస్తూ దొడ్డిపల్లి పంచాయతీ బుడ్డ కాలువ వంక వద్ద తాను ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి క్రింద పడటంతో తలకు బలమైన రక్త గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి సందర్శించి, మృతి చెందిన రామ్మోహన్‌ను పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కలకడ పోలీసులు తెలిపారు.

## అన్నదానం మహానందాన్ని ఇస్తుంది



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 15 ప్రభాతవార్త :

అన్నదానం చేయడం మహదానందాన్ని ఇస్తోందని ఎస్సీ జన సంఘం రాయలసీమ ప్రధాన కార్యదర్శి పసుపులేటి చంద్రబాబు తెలిపారు. బుధవారం ఉదయం ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో ఉన్న వృద్దులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ తనలాగే తమ ఇండ్లలో జరిగే శుభ కార్యక్రమంలో భాగంగా ఇలా ఏ దిక్కూ లేని వృద్దులకు ఒకపూట ఆహారం అందించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దిరాజు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు సుబ్బారాయుడు. జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చంద్రకాంత్, దాసు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



వాల్మీకిపురం, జనవరి 15 ప్రభాతవార్త :

వాల్మీకిపురంలో వెలసిన శ్రీ శబరిమల అయ్యప్పస్వామి వారి ఆలయంలో మంగళవారం మకరజ్యోతి సందర్భంగా విశేష పూజలు. భజనలు, పడిపూజ తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. రాత్రి 6.30 గంటలకు పట్టణశివారు ప్రాంతంలోని నల్లరాళ్ల గిరిపై మకర జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా నల్లరాళ్లగిరిపైకి అయ్యప్పస్వామి ఉత్సవ మూర్తిని తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దఎత్తున ప్రజలు కొండపైకి తరలివెళ్లి మకరజ్యోతి దర్శనంతో పాటు అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అయ్యప్పస్వామి మాల దీక్షను చేపట్టిన స్వాములు తన్మయత్వంలో నృత్యాలు చేశారు జ్యోతి దర్శనం అనంతరం మంగళవాయిద్యాల నడుమ పుష్పపల్లకిపై అయ్యప్పస్వామి వారిని పుర వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, పెద్ద ఎత్తున భక్తులు, మాలదీక్ష చేపట్టిన స్వాములు పాల్గొన్నారు.

## అన్నదాతల కష్టానికి తగిన ప్రతిఫలమే కనుమ

కమలాపురం జనవరి 15 ప్రభాత వార్త

అన్నదాతల కష్టానికి తగిన ప్రతిఫలమే కనుమ అని ఉత్సవ కమిటీ చైర్మన్ నరేంద్ర తెలిపారు. కమలాపురం పాగేరు వంక వద్ద సంక్రాంతి కమిటీ ఉత్సవ చైర్మన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకోర్చిన పశువులకు అందించే గౌరవం కనుమ అందరం కలిసి కష్టసుఖాలు పంచుకునే పర్వదినంఅని ఏడాదంతా తన కష్టంలో పాలు పంచుకునే పశువులను పూజించే పండుగ కనుమ తెలుగువారందరకీ వ్యవసాయంలో తోడుగా ఉన్న పశువులకు శుభాకాంక్షలు తెలిపే పండుగగా జరుపుకుంటామన్నారు. అలాగే ఆటల పోటీలలో పాల్గొన్న విజేతలకు కమిటీ ఉత్సవ చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.



## అన్నమాచార్యలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

అన్నమాచార్య విశ్వవిద్యాలయం క్రికెట్ మైదానంలో రాజంపేట, నందలూరు మండల విద్యార్థుల కోసం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి అన్నమాచార్య విశ్వవిద్యాలయం ప్రోచాన్సలర్ సి. అభిషేక్‌రెడ్డి, సి. అభినవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌లో అన్నమాచార్య స్ట్రైకర్స్, అన్నమాచార్య నైట్స్ జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరిత పోరులో అన్నమాచార్య నైట్స్ జట్టు విజయం సాధించి ట్రోఫీని అందుకుంది. విజేత జట్టు సభ్యుడు చంద్రశేఖర్ ట్రోఫీని ప్రోచాన్సలర్ సి. అభిషేక్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రోచాన్సలర్ చొప్పా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ, "మకర సంక్రాంతి సందర్భంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గర్వకారణం అన్నారు. క్రీడలు యువతలో స్ఫూర్తి, ఐక్యత, శారీరక దృఢత్వం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. ఈ టోర్నమెంట్ విజయవంతం చేయడానికి సహకరించిన నిర్వాహకులు డా. బి. నాగముని (ఫిజికల్ డైరెక్టర్), డా. కిషోర్ కుమార్. ఎన్, కె. దినేష్ వర్మ, ఎస్. సయ్యపుల్ల సేవలను ముఖ్య అతిథులు ప్రత్యేకంగా ప్రశంసించారు. విజేత మరియు రన్నరప్ జట్లకు బహుమతులు అందజేయడంతో పాటు, ఇతర జట్ల సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు.

## ఆర్మీడే సందర్బంగా మాజీ సైనికులకు సన్మానం



వీరబల్లి, జనవరి15, ప్రభాత వార్త:

దేశ రక్షణలో మాజీ సైనికులు, అమర సైనికులు త్యాగం వెల కట్టలేనిదని విఆర్డియెస్ సురేంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సైనిక దినోత్సవాన్ని పురస్కరించుకొని విఆర్డియెస్ సంస్థ ఆధ్వర్యంలో వీరబల్లి గ్రామంలోని మాజీ సైనికులు రామ చంద్రయ్య, బాలరాజ లను కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ ఈశ్వరయ్యతో కలసి సురేంద్రారెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా సురేంద్రారెడ్డి మాట్లాడుతు ప్రతి ఒక్కరు దేశ భక్తిని చాటాలని అన్నారు. దేశ రక్షణలో యువత భాగస్వామ్యం కావాలని,మాజీ సైనికులు సంక్షేమం కోసం తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయ వెంకటేష్, తుమ్మల రమేష్, అలికుమార్, రామచంద్ర, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంక్రాంతి సంబరాలు



మైదుకూరు, జనవరి 15, ప్రభాతవార్త:

మైదుకూరు మండలం తిప్పిరెడ్డిపల్లె పంచాయతి లోని టి.కొత్తపల్లి గ్రామంలో అంగరంగా వైభవంగా సంక్రాంతి సంబరాలు చాలా ఆహ్లాదకరంగా చేసుకున్నారు. గ్రామ ప్రజలు అందరు సంతోషంగా కోలాటం, కట్టేసాము, పరుగు పందెం, కుర్చీల ఆటలు, ముగ్గుల పోటీలు మొదలైన కార్యక్రమాలు జరిగావి, చుట్టు ప్రక్కన గ్రామ ప్రజలు కార్యక్రమాలను సంతోషంగా వీక్షించారు. ఏడాది పొడవునా మన కష్టంలో, వ్యవసాయంలో సాయం చేసే పశువులను పూజించే పండుగే కనుమ, ఆటల పోటీలో గెలుపొందిన వారికీ సర్పంచ్ బండి నాగేంద్ర అధ్యర్యంలో బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా పోరెడ్డి



ప్రొద్దుటూరు జనవరి 15 ప్రభాతవార్త

వైయస్సార్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా తనను నియమించిన కడప ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డికి వ పోరెడ్డి నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు బుధవారం పులివెందులలోని ఆయన నివాసంలో కలిసిన పోరెడ్డి నరసింహారెడ్డి తనపై ఎంతో నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించేందుకు సహకరించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ గుద్దేటి రాజా రామ్‌రెడ్డి గోపల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి వైసీపీ నాయకులు సంజీవకర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన సంక్రాంతి సంబరాలు

లక్కిరెడ్డిపల్లి : జనవరి 15 ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో బుధవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా ముగిశాయి. పలు ప్రాంతాల నుంచి ప్రజలు వారి సొంత ఊరికి చేరుకుని బుధవారం సాయంత్రం పండుగను ముగించుకొని తిరుగు ప్రయాణమయ్యారు. బుధవారం సాయంత్రం పలు గ్రామాలలో పశువుల దేవుడిని పూజించి, పశువులను అలంకరించి బ్యాండు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా పశువులను చిట్లా కుప్ప దగ్గరకు తీసుకెళ్లి, పశువుల దేవుడిని పూజించి పశువులను చిట్లా కుప్ప చుట్టూ త్రిప్పుతారు. పశువుల దేవుడికి నైవేద్యం సమర్పించే భక్తులు ఉదయం నుంచి ఒక్కపొద్దుతో ఉండి సాయంత్రం గ్రామంలోని అందరి ఇళ్ల నుంచి బియ్యం, బెల్లంను సేకరించి నైవేద్యంగా పశువులు దేవునికి సమర్పించి, అనంతరం గ్రామ ప్రజలందరికీ ప్రసాదంగా పంచి పెట్టారు.

## శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మైదుకూరు, జనవరి 15, ప్రభాతవార్త:



రాయల్ సర్కిల్ లో శ్రీ కృష్ణ దేవరాయల విగ్రహం ఆవిష్కరించిన శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, రాయలసీమ నడిబొడ్డు అయినటువంటి మైదుకూరు రాయల్ కూడలిలోని శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహమును స్థానిక నాయకులు,గ్రామ పెద్దల సమక్షంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు,మున్సిపాలిటీ చైర్మన్ చంద్ర,ధనపాల జగన్,ఎ.పి రవీంద్ర,బిజెపి మాచనూరు సుబ్బారాయుడు, ఆకుల క్రిష్ణయ్య, బి.పి సుధాకర్ రెడ్డి, బి ఎన్ శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అనుచర వర్గం, మండల నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా వెల్లాల శ్రీచెన్నకేశవస్వామి,శ్రీభీమలింగేశ్వరస్వామి వారి పారువేట ఉత్సవం




రాజుపాళెం, జనవరి 14, ప్రభాతవార్త.
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం మూలవిరాట్ శ్రీచెన్నకేశవస్వామి శ్రీదేవి,భూదేవి సమేతంగా హనుమంత వాహనంపైన, శ్రీభీమలింగేశ్వరస్వామి పార్వతీదేవి,గంగా సమేతంగా నందివాహనం పైన ప్రత్యేక అలంకరణలతో ముస్తాబైన రెండు చక్రాలపల్లకీలలో బయలుదేరి గ్రామగ్రామాన నిర్వహించిన పారువేట ఉత్సవం వైభవంగా దేవాదాయశాఖ ఇ.ఓ కె.వి.రమణ,ఉత్సవకమిటి చేర్మెన్ జి.యల్ లక్ష్మీనారాయణరెడ్డిల ఆద్వర్యంలో నిర్వహించారు.గోపల్లె గ్రామస్తులు ధనుర్మా సం అంతా రోజు ఆలయంలో తిరుప్పావై పాశురాలు,కీర్తనలు భజనలు భక్తితో గోదాదేవి, శ్రీమహావిష్ణువును పూజించి సంక్రాంతి పండుగరోజు గ్రామానికి పా రువేటకు వచ్చిన స్వామివారికి స్వాగతం పలుకుటకు తిరుప్పావై పాశురాలు ఆలపిస్తూ ఎదురొచ్చి స్వామివారిని ప్రత్యేకంగా పూజించి స్వాగతం పలికి గ్రామ ప్రధాన కూడలిలో గ్రామస్తులు పూజలు నిర్వహించి గ్రామ పొలిమేర వరకు సాగనంపేవరకు ఏవిధంగా స్వాగతం పలికారో ఆదే ఉత్సాహంతో కీర్తనలు ఆల పిస్తూ,భజన చేస్తూ గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించ టంలో ప్రత్యేకత మహిళలు పాత్ర గొప్పదిఅని చెప్పాలి. ఆ తరువాత మల్లేమ ల, దద్దనాల, పగిడేల, కుమ్మరపల్లె, పర్లపాడు గ్రామాలలో స్వామివారి పారు వేట ఉత్సవం నిర్వహించారు. గ్రామగ్రామానా ప్రజలు భక్తిశ్రద్దలతో వైభవంగా జరుపుకున్నారు. వేదపండితులు మంత్రోచ్చరనలతో సంస్కృతిసాంప్రదాయ, ఆచారవ్యవహారాలు అనుగుణంగా సాగినది, పాడిపంటలు ఇళ్ళకువచ్చు సమయంలో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉన్నతరుణంలో స్వామివారు పారువేట ఉత్సవం గ్రామాలలో ఎంతో భక్తితో బంధుమిత్రులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ ఉత్సవంలో చెక్కభజన బృందం నిర్వహించిన ప్రదర్శన ఎంతగానో అలరించినది. పారువేట ఉత్సవంలో సి.ఐ బాలమద్దిలేటి, యస్ఐ. కత్తి వెంటరమణ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసిలు తోటమహేశ్వరరెడ్డి, భాస్కర్, మరియు రామసుబ్బారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, సుబ్బిరెడ్డి, పట్టాభిసీతారామిరెడ్డి, గోవర్దన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, పద్మావతమ్మ, వెంకటరామిరెడ్డి, బలరామిరెడ్డి, శ్రీకాంతరెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కిషోర్‌కుమార్‌రెడ్డి, టంగుటూరు బాష, హరిచంద్రారెడ్డి, జగ

## సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో
# రంగవల్లుల పోటీ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 15 ప్రభాతవార్త :
స్థానిక సూపర్ బజార్‌లోని సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం నాగులకట్ట వీధిలో సంస్కృతి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు మహిళలకు ముగ్గుల పోటీలు జరిపారు. ఈ పోటీల నిర్వహణ బాధ్యత వికసిత ఫౌండేషన్ స్థాపకులు శూలం లక్ష్మి దేవి చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ ముగ్గులు వేయడం అనేది మనదేశ సాంప్రదాయ,సృజనాత్మక కళ.ముగ్గులు ఇంటికి అందాన్ని మహిళలకు ఆరోగ్యాన్ని కల్గిస్తాయన్నారు. న్యాయ నిర్ణేతలుగా హోమియో డాక్టర్ స్వాతి, మగ్గం వర్క్ టీచర్ లక్ష్మి దేవి వ్యవహరించారు. 30మంది మహిళలు పాల్గొన్న ఈ పోటీలలో సౌమ్య (ప్రథమ) కవిత (ద్వితీయ),శివప్రియ(తృతీయ) బహుమతులు సాధించారు. విజేతలకు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి బహుమతులను అందజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో డ్యాన్సర్ మహి పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



జమ్మలమడుగు, జనవరి 15, ప్రభాతవార్త:
మైలవరం మండలంలోని కర్మలవారిపల్లె గ్రామంలో ప్రజలు ఘనంగా సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా సుదూర ప్రాంతాల్లో చదువుతున్న యువతీ యువకులు, ఉద్యోగులు సంక్రాంతి వేడుకలకు స్వస్థలమైన కర్మలవారిపల్లెకు చేరుకొని సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా గ్రామంలో ఎంతో మంది విద్యాబుద్దులు నేర్చుకున్న చదువుల గుడి ప్రాంగనంలో గ్రామస్తులు మరియు యువకులు, మహిళలు ముగ్గులపోటీలు, కబడ్డీ, లెమన్ టీ స్పూన్ తదితర ఆటల పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ముద్దనూరు మండలం వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినం అందరికి అష్టైశ్వర్యాలు కలిగి సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. మన గ్రామం అన్ని విధాలా అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని తెలిపారు. యువతీయువకులు బాగా కష్టపడి చదివి మంచి ఉన్నత ఉద్యోగాలు పొందాలని అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువ టీం టి.పురుషోత్తమరెడ్డి, మారెడ్డి రాము, టి.ప్రతాప్‌రెడ్డి, బీఎస్ఎఫ్, గ్రామస్థులు, పెద్దలు, నవ తరం యువతీ యువకులు పాల్గొన్నారు.

# అశేష జనవాహితో పార్వేటకు బయలుదేరిన శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి





మైదుకూరు, జనవరి 15, ప్రభాతవార్త:
మైదుకూరు శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి దేవస్థాన చైర్మన్ బెల్లం సుబ్బరాయుడు ఆధ్వర్యంలో అశేష జనవాహితో పారివేటకు బయలుదేరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ మాధవరాయస్వామి అశ్వవాహనంపై భక్తులకు దర్శనమిస్తూ అభయమిస్తూ నంద్యాల రోడ్డు,శ్రీకృష్ణదేవరాయల సర్కిల్, కడప రోడ్డు దారి పొడవునా ప్రజలకు, భక్తులకు అశ్వ వాహనంపై దర్శనం ఇచ్చాడు. అశేష జనవాహిని నడుమ మహిళలు కోలాటం, బృందావనం కళాకారులు, కరసాము, కేరళబ్యాండు, చెక్కభజనలతో భక్తులు పులకరించిపోయారు. కార్యక్రమాల సందడితో పెద్ద సంఖ్యలో పట్టణ ప్రజలు గ్రామాల ప్రజలు పాల్గొని శ్రీ లక్ష్మీ మాధవరాయ స్వామి ఆశీస్సులు పొంది ఎంతో పులకరించి పోయారు. స్వామి వారి చరిత్రలోకి వెళితే పూర్వకాలం పినాకిని నదీ తీరం ప్రక్కన ఉన్న గండికోట దుర్గంలో వెలసియుండికారణాంతరమున మైదుకూరు పట్టణంలో ప్రతిష్టింపబడియుండు శ్రీశ్రీశ్రీ లక్ష్మి మాధవరాయ స్వామి సంక్రాంతిలో భోగి, మకర సంక్రాంతి, కనుమ, మూడు రోజులు పాతూరి గ్రామం నందు ఉత్సవములు జరుపుకొని 15.01.2025 వ తేదీ నుండి స్వామివారి పారువేట ప్రారంభమై పట్టణములో ప్రజలకు దర్శనమిస్తూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాయ కర్పూరం స్వామివారికి సమర్పించి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం 16 గ్రామాల పార్వేట గ్రామాలకు బయలుదేరు తాడు ఆ గ్రామాల పేర్లు కొత్త పాలెం, సరస్వతి పేట, గుంటూరు కొట్టాలు, పాతపాలెం, సర్వాయపల్లె, పార్వతీ నగర్, కొత్తపల్లె, మామిళ్లపల్లె, శ్రీనగరం, వెంకటాపురం, గొల్లపల్లె, యాపరాల పల్లె, క్రిష్ణాపురం, పూసయ్య గారి ఆశ్రమం, తిమ్మాయపల్లె, బండి వారి పల్లె, భూమయ్యపల్లె, ఇందిరమ్మ కాలని,అనంతరం మైదుకూరు పట్టణం లో తొట్టి మేరవనితో ఉత్సవము అనంతరం మైదుకూరు పట్టణంలోని మాధవరాయ స్వామి దేవస్థానానికి చేరుతారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



పెద్దమండెం జనవరి 15 ప్రభాతవార్త
మండలంలో సంక్రాంతి సంబరాలను మూడు రోజులపాటు ఘనంగా జరుపుకున్నారు చివరి రోజైన బుధవారం పశువులకు స్నానాలు ఆచరించి పూలు బెలూన్లతో సింగారించే మెడలో గంటలను కట్టి ముస్తాబు చేశారు అనంతరం మేళతాళాల మధ్య బాణాసంచా పేలుళ్లతో పశువులను ఊరేగింపుగా భవించి పురవీధుల గుండా తిరుగుతూ చిట్ల కుప్ప వద్దకు చేరుకున్నాయి అక్కడ పూజలు నిర్వహించే పశువులను బెదిరింపు గావించారు పశువులు అంతగా లేకపోవడంతో జెసి ఆవులను ముస్తాబు చేసి అలంకరించి బెదిరింపులుగావించి పండగ వాతావరణాన్ని నెలకొల్పారు కొన్ని గ్రామాల్లో పండగ అంతంత మాత్రం గానే జరుపుకున్నారు ఆలక్రమేనా పశువులందరించడంతో అరకొర పశువులతో జెర్సీ ఆవులతోనే పండగ సంబరాలను ముచ్చటగా ముగించుకున్నారు.

# కనువిందు చేసిన "కనుమ" పండుగ




పీలేరు జనవరి 15 ప్రభాతవార్త :
పట్టణంతో పాటు పరిసర గ్రామాల రైతులు కనుమ పండుగను కనువిందుగా జరుపుకున్నారు. రైతులు తమ పశువులను చక్కగా అలంకరించి బుధవారం సాయంత్రం స్థానిక కామాటంవారిపల్లి సమీపంలోని జడ్జి క్వార్టర్స్ వద్ద ఏర్పాటు చేసిన చిట్లాకుప్ప దగ్గరకు తీసుకువచ్చారు. దానికి ముందుగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు గాలిపటాలు, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా అందంగా అలంకరించి, సౌష్టవంగా ఉన్న ఆవులు, ఎద్దులకు కూడా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ధర్మకర్త కెంపుల శ్రీనివాసమూర్తి కాటమరాజుకు ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి చిట్లాకుప్పకు నిప్పు పెట్టారు. కనుమ పండగకు హాజరైన భక్తులకు ఆయన దాతల సహకారంతో తీర్థ, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కనుమ పండుగను పీలేరు పట్టణంతో పాటు పరిసర గ్రామాలు, మండల పరిధిలోని అనేక చోట్ల రైతులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆసక్తిగా ఆచరించారు. ఈ కార్యక్రమాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు వీలుగా పీలేరు పోలీసులు ముందస్తుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి పట్టణానికి చెంది వేలమంది భక్తులు, ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా పీలేరు పట్టణ శివారులోని శ్రీనాథపురం కాలనీలో పోతం శెట్టి కుటుంబీకులు తరతరాలుగా నిర్వహించుకు వస్తున్నట్లుగా ఈ ఏడాది కూడా పశువుల పండుగను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కాటమరాజుకు ప్రత్యేక పూజలు చేసి చిట్లా కుప్పకు ఆనవాయితీగా నిప్పు పెట్టారు.

## శివాలయంలో గ్రామోత్సవం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 15, ప్రభాతవార్త :



పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం కనుమ పండుగ సందర్భంగా శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి, శ్రీ అభయ వరద శ్రీ సీతా రామచంద్రస్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు. ప్రొద్దుటూరు తిరువీధులలో మంగళ వాయిద్యములతో అర్చక స్వాములతో ఊరేగింపు చేశారు. ఆలయ ఈవో కె రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామి రెడ్డి, పాలకమండలి సభ్యులు, వేలాది మంది భక్తులు స్వామి వారిని తిలకించి దర్శించారు.

## ఉపాధ్యాయ బదిలీలలో ఎన్సిసితో సమానంగా స్కౌట్‌కు ప్రాధాన్యత కల్పించాలని మంత్రికి వినతి

రామాపురం జనవరి 15 ప్రభాతవార్త



ఉపాధ్యాయ బదిలీలలో ఎన్సిసి వారికి అనుసరించే విధానాలనే అడ్వాన్స్ ట్రైనింగ్ పూర్తి చేసిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు వర్తింపజేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి బుధవారం మధ్యాహ్నం రామాపురంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ అన్నమయ్య జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి వినతిపత్రం అందజేశారు. అడ్వాన్స్ ట్రైనింగ్ పూర్తి చేసిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లను అదే స్కౌట్ విభాగంలో పోస్టు ఖాళీగా ఉన్న పాఠశాలలకు మాత్రమే వారిని బదిలీ చేయాలని వినతి పత్రంలో విన్నవించారు. అలా సాధ్యం కానప్పుడు వారిని అదే పాఠశాలలలో కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో ద్వితీయ సంవత్సరంలో ఉన్న స్కౌట్ విద్యార్థులు తృతీయ సోపాన్, రాజ పురస్కార్ సర్టిఫికెట్లు పొందలేని పరిస్థితి ఏర్పడి వారికి తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. గత బదిలీలలో ఎన్సిసి వారితో పాటు సమానంగా స్కౌట్ మాస్టర్‌లకు, గైడ్ కెప్టెన్లకు ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. కావున ప్రస్తుతం ఏప్రిల్ లో నిర్వహించనున్న ఉపాధ్యాయ బదిలీలలో ప్రస్తుతం అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్‌లకు, గైడ్ కెప్టెన్‌లకు ఎన్సిసి వారికి ఇచ్చిన విధంగా ప్రాధాన్యత కల్పించవలసినదిగా విన్నవించారు. దీనివలన విద్యార్థులకు న్యాయం జరగడమే కాకుండా శిక్షణ పొందిన అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు సేవలను సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

## విద్యార్థి దశ నుంచే
# క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాల
### టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్ దిలీప్



పీలేరు జనవరి 15 ప్రభాతవార్త :
యువత విద్యార్థి దశ నుంచే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని టీం ఇండియా క్రికెట్ కోచ్ దిలీప్ అన్నారు. బుధవారం తిరుపతికి వచ్చిన క్రికెట్ కోచ్ దిలీప్ ను పీలేరు సర్పంచ్ డాక్టర్ ఎస్ హబీబ్ భాషా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా క్రికెట్ కోచ్ దిలీప్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో యువతను క్రీడల పట్ల ప్రోత్సహించాలని, విద్యార్థి దశ నుంచే పిల్లలకు వారికి ఇష్టమైన క్రీడలలో ఎదిగేందుకు తల్లిదండ్రులు, విద్యా సంస్థల వారు సహకరించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని ప్రభుత్వాలు కల్పించాలని, క్రీడల పట్ల మక్కువ చూపే వారికి తన వంతు సహకారాన్ని కూడా అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసిద్ధ బిల్డర్ ప్రసాద్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, అబీద్ తదితరులు పాల్గొన్నారు.

## చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



రాయచోటి, జనవరి 14ప్రభాత వార్త
మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి మండల పరిధిలోని రాజుల కాలనీలో నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సుధాకర్ పేదలకు చీరల పంపిణీ చేయడం ఎంతో శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజుల కాలనీకి చేరుకోగానే సుధాకర్ కుటుంబ సభ్యులు మంత్రివర్యులను గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా సంక్రాంతి ఉత్సవాలు

రాజుపాళెం,జనవరి15,ప్రభాతవార్త.
మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలోసంక్రాంతి పండుగను పురష్కరించుకొని బుదవారం శ్రీసోమేశ్వరస్వామి, శ్రీమధనవేణు గోపాలస్వామి పారువేట ఉత్సవం ఘనంగా జరుపుకున్నారు. గ్రామస్తులు బంధుమిత్రులతో సంక్రాంతి పండుగను గ్రామోత్సవం,సాంస్కృతిక కార్యక్రమంలతో విచిత్రవేషదారణలతో కనువిందుగా జరుపుకున్నారు. ఇఒ రామచంద్రాచార్యులు ఆద్వర్యంలో యస్ఐ కత్తి వెంకటరమణనిర్వహించిన పోలీసు బందోబస్తు మధ్య శ్రీసోమేశ్వరస్వామి గంగా, పార్వతీదేవి సమేతంగా నందివాహనం పల్లకీలలో, శ్రీవేణుగోపాలస్వామి రుక్మిణీ, సత్యభామ సమేతంగా శేషవాహనం పల్లకీలో పారువేట ఉత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కూడళిలో నిర్వహించిన చెక్కభజన, విచిత్రవేషదారణలతో విన్యసాలు, నృత్యాలు, వంటి కార్యక్రమాలు అందరిని ఎంతగానో అలరించినది. ఈ కార్యక్రమంలో తోట మహేశ్వరరెడ్డి, భాషా, సంజీవరెడ్డి, వెంకటరెడ్డి, పారాంజనేయరెడ్డి, రంగేష్‌రెడ్డి, రాజులతో పాటు తదితరులు పాల్గోన్నారు. కొర్రపాడులో శ్రీలక్ష్మీకంబగిరిస్వామి రథం, తొండలదిన్నె గ్రామంలో శ్రీసీతారామస్వామి రథంఉరేగింపు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండుగను బంధుమిత్రులతో ఎంతో సంబరంగా జరుపుకున్నారు. ఈ పండుగ భోగి, సంక్రాంతి, కనుమ మూడురోజులు రోజుకో విశేషంగా భోగిమంటలు, పిల్లలకు భోగిపండ్లతో దీవెనల కార్యక్రమంతో పాటు గాలిపటాలతో ఆటలు, ఇష్టదైవంనకు ప్రత్యేక పూజలు, పిండివంటలు, పశువులను అలంకరించటం పూజించుట వంటి కార్యక్రమాలతో చిన్నాపెద్ద బందువులతో కనులపండుగగా జరుపుకున్నారు.



## కొత్త హరిజనవాడలో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జనవరి 15, ప్రభాతవార్త:
మండలంలోని కొత్త హరిజనవాడలో స్థానిక సర్పంచ్ బుధవారం ఎ.రెడ్డిరామ్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరిలు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణలో మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగింది. గ్రామంలో రక్షిత మంచినీటి బోరు స్టార్టర్ మరమ్మతులకు గురవడంతో సమస్య తలెత్తింది. గ్రామస్థులు స్థానిక సర్పంచ్ దృష్టికి తెచ్చారు. స్పందించిన సర్పంచ్ బోరు మరమ్మతులు చేయించడంతో పాటు కొత్త స్టార్టర్ ఏర్పాటు చేయడంతో గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సర్పంచ్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఊరు వాడలా ఘనంగా సంక్రాంతి సంబరాలు



ఖాజీపేట, జనవరి 15, ప్రభాతవార్త:
మండలంలోని ప్రతి గ్రామంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. సంక్రాంతి అనగా నూతన క్రాంతి. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడాన్ని మకర సంక్రమణము అంటారు. ఈ సంక్రమణాన్నే సంక్రాంతి అంటారు. ఆంధ్ర రాష్ట్రాలలో సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా చేసుకుంటారు. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు భోగి మంటలతో, రెండవ రోజు పొంగలి, పిండి వంటలతో, పితృ దేవతల, దేవుళ్ల పూజలతో, మూడవ రోజు గోపూజలతో అలాగే మాంస ప్రియులకు మంచి కూరలతో మూడు రోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది. ఇంటికి వచ్చిన కొత్త అల్లుళ్లతో, బంధుమిత్రాదులతో పల్లెల్లోని ప్రతి ఇళ్లు కళకళలాడుతుంది. మండలంలోని పల్లె పల్లెన సంక్రాంతి ఘనంగా నిర్వహించి చివరి రోజు అయిన కనుమ రోజున శ్రీరామచంద్రుల వారు సీతా సమేతుడై లక్ష్మణ హనుమంతులు తోడు పార్వేటకు బయలుదేరుతారు. ప్రతి పల్లెలోనూ ఈ పార్వేట ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. మండలంలోని సుంకేసుల గ్రామంలో పార్వేట ఉత్సవాన్ని గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘణంగా నిర్వహించారు.



## తెలుగు లోగిల్లలో సంక్రాంతికి ప్రత్యేకత

రాజంపేట అర్బన్ జనవరి 15 ప్రభాతవార్త



తెలుగు లోగిల్లలో సంక్రాంతి పండుగకు ఎంతో ప్రత్యేకత ఉందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు అన్నారు. తెలుగు వారికి అందరికీ అతి పెద్ద పండుగ సంక్రాంతి అన్నారు. అందుకే సంక్రాంతి వస్తే పల్లెలు పులకించి పోతాయని పేర్కొన్నారు.
మండలంలోని తలప గ్రామంలో సంక్రాంతిని పురస్కరించుకొని పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలను జగన్మోహన్ రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, నియోజకవర్గం జనసేన సమన్వయకర్త ఎల్లటూరి శ్రీనివాసరాజు పరిశీలించారు. విజేతలకు బహుమతులను వారు ప్రధానం చేశారు. అనంతరం గ్రామస్తులు కూటమి నేతలను గజమాలతో ఘనంగా సన్మానించారు.

## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

వాల్మీకిపురం, జనవరి 15 ప్రభాతవార్త :



తితిదే ఆధ్వర్యంలోని స్థానిక పట్టాభిరామాలయంలో శ్రీ రాముడి జన్మ నక్షత్రమైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం వేదపండితుల మంత్రాల మధ్య సీతారాముల కల్యాణాన్ని కనుల పండువుగా నిర్వహించారు. అంతకు మునుపు ఆలయంలో సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమై తదుపరి స్వామి వార్లకు అభిషేకం అనంతరం విశేషాలంకరణలో ముస్తాబైన సీతారాముల వారిని మంగళవాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలోని ఆస్థాన మండపంలో అధిరోహింప జేశారు తదుపరి వేదపండితులు శాస్త్రోక్తంగా స్వామివార్ల కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. స్వామివార్ల కల్యాణాన్ని తిలకించిన భక్తులు పరవశించి పోయారు. కల్యాణోత్సవ ఆర్జిత సేవలో పాల్గొన్న దంపతులకు స్వామివారి వస్త్రాలతో పాటు ప్రసాదాలను ఆలయ సిబ్బంది ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణస్వామి, బాషికా చార్యులు, ఆలయాధికారి కృష్ణారావు, తితిదే అధికారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.